## క్లుప్తంగా

### భక్తిశ్రద్ధలతో సుగంధ జలాభిషేకం

కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మొదటి మేష సంక్రమణంను పురస్కరించుకొనిసూర్యనారాయణ స్వామి మూల విరాట్‌కు సుగంధ జలాభిషేకం, విశేష పూజలు, నక్షత్ర హారతి, వేద స్వస్తి తదితరు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయం మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### కళలను ప్రోత్సహించాలి

కర్నూలు కల్చరల్: కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బీజేపీ నేత టీజీ వెంకటేష్ అన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలు, నాటక పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీలను ప్రారంభించిన టీజీ మాట్లాడుతూ రెండు రోజుల పాటు పౌరాణిక నాటక పోటీల ను నిర్వహించడం హర్షణీయమన్నారు. టీజీవీ కళా క్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని మొత్తం 16 నాటక సమాజాలు పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు.16వ తేదీ సాయంత్రం 7గంటలకు టీజీవీ కళాక్షేత్రంలో నంది బహుమతులను సాధించిన శ్రీకృష్ణ కర్ణార్జునీయం పద్యనాటక ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమ నిర్వహణ కన్వీనర్లు లక్ష్మీకాంతరావు, రాజారత్నం, కళాక్షేత్రం కార్యదర్శి మహమ్మద్ మియ్యా పాల్గొన్నారు.

### రక్తదానం

కర్నూలు(హాస్పిటల్):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కృష్ణానగర్‌లో తలసీమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం ఏ ర్పాటు చేశారు. డేనియల్ రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్‌రావ్ యూత్ అసోసి యేషన్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దాదాపు 20 మంది యువకులు రక్తదానం చేశారు. వారికి ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుమన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. రక్తదానం చేసిన వారిని వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి అభినందించారు.

### జాగ్రత్తలు తప్పనిసరి

కర్నూలు(రాజ్‌విహార్): వేసవి ఎండలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ శ్రావణి అన్నారు. శుక్రవారం స్థానిక బళ్లారి చౌరస్తా సమీపంలో ఓమా జయాః కర్నూలు సేవా సమితి ఆధ్వర్యంలో చల్లని పానీయాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఎండలతో అప్రమత్తంగా ఉండని పక్షంలో అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు అనురాధ, శ్రీదేవి బాయి, బుద్ధిరాజు గౌడ్, తేజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ కోతలు

కర్నూలు(రాజ్‌విహార్): కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు కర్నూలు ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహణ, అభివృద్ధి పనులు చేపడుతున్న కారణంగా ఎస్‌ఆర్‌పేట, కొత్త పేట, సాయిబాబా సంజీవయ్య నగర్, లాల్ బహదూర్ శాస్త్రి నగర్, ఎస్.నాగప్ప వీధి, కురువ వీధి, ఖందేరి, పెద్దమార్కెట్, ఖిల్లా, వడ్డెగేరి, ఖడక్‌పుర, పాత కంట్రోల్ రూమ్, బాబా బృందావన్ నగర్, ఫోర్ట్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియా, నిర్మల్ నగర్, గురు రాఘవేంద్ర నగర్, ఠాగూర్ నగర్, గోపీనగర్, విద్యుత్ ఎంప్లాయీస్ కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే సి.క్యాంప్ పరిధిలోని బృందావన్ నగర్, మాధవీ నగర్, ఎలుకూరు ఎస్టేట్, సి.క్యాంప్ ఏరియా మద్దూర్ నగర్, శ్రీరామ్ నగర్, శేషాద్రి నగర్, బీటీఆర్ నగర్, అరుంధతి నగర్, పాతబస్తీ పూర్తి ఏరియాలో 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.

### మూర్ఛవ్యాధిగ్రస్త పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి



బాలునితో వైద్యుల బృందం

కర్నూలు(హాస్పిటల్): మూర్ఛవ్యాధి(ఫిట్స్) ఉన్న పిల్లలను వారి తల్లిదండ్రులు నిత్యం జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మురార్జి చెప్పారు. శుక్రవారం మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్‌కుమార్ అనే ఆరేళ్ల బాలుడు మూర్ఛవ్యాధితో బాధపడుతుండేవాడని, నెలరోజుల క్రితం ఓ రోజు ఆ అబ్బాయి నీటి దగ్గర ఆడుతున్న సమయంలో మూర్ఛ రావడంతో నీటి సంపులో పడిపోయాడన్నారు. ఐదు నిమిషాల తర్వాత నీటిలో పడి ఉన్న బాలున్ని చూసిన తల్లి బయటకు తీశారన్నారు. ఆ వెంటనే స్థానికులు సీపీఆర్ ఇచ్చి బాలున్ని స్థానిక ఆసుపత్రికి, అక్కడ నుంచి అదేరోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు తమ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. బాలున్ని వెంటిలేటర్‌పై ఉంచి తగిన చికిత్స ఇవ్వడంతో ప్రాణాపాయం నుంచి కోలుకున్నట్లు తెలిపారు. ఫిట్స్ ఉన్నవారు ఒంటరిగా వాహనాలు నడపటం, మంటల వద్ద ఆడుకోవడం వంటివి చేయకూడదన్నారు. హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రెడ్డి, డాక్టర్ సింధూర తదితరులుపాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ



అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో...

# విశ్వ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి
- నివాళులర్పించిన అధికారులు, వివిధ పార్టీల, సంఘాల నేతలు

కర్నూలు/కర్నూలు(సెంట్రల్)/కర్నూలు కల్చరల్: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ మేధావి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతిని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవలన కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, సమసమాజ నిర్మాణంలో ఆయన సేవలు అజరామరమని, ఆయన రచించిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శనం చేస్తుందని పేర్కొన్నారు.

☛ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తిప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమానికి ఎస్పీ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు డి.ప్రసాద్, నాగబాబు, ఏఆర్ డీఎస్పీ ఇలియాస్ బాషా తదితరులు ఉన్నారు.

☛ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో జరిగిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోవిందరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

☛ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, రాష్ట్ర కార్యదర్శి ప్రాణేష్, నగర అధ్యక్షులు మద్దిలేటి ఓల్డ్‌బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వీహెచ్‌పీ రాష్ట్ర ధర్మ ప్రసార్ కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

☛ బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ, ఎస్టీమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు రామచంద్రనాయక్, కర్నూలు అసెంబ్లీ కన్వీనర్ రంగస్వామి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు తమాలతి తదితరులు పాల్గొన్నారు.

☛ డీసీసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు ఎం.సుధాకరబాబు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జాన్‌విల్సన్, కె.సత్యనారాయణ గుప్తా, బతుకన్న, బి.క్రాంతినాయుడు, కె.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

☛ ఉల్చాల గ్రామంలో అంబేడ్కర్ చిత్ర పటానికి ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు రాఘవేంద్ర, అంజి. ప్రకాష్, కిషన్ తదితరులు నివాళులర్పించారు.

☛ కల్లూరులోని ఇందిరమ్మ కట్ట వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బడే సాహెబ్, నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా హుస్సేన్, జంధ్యారఘుబాబు, ఎల్లాగువేరా పాల్గొన్నారు.

☛ అంబేడ్కర్ జయంతి సందర్భంగా జొహరాపురం కేవీపీఎస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

☛ కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ నగర్‌లో కులవివక్ష పోరాటసమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. పి.బాబురావు, కే.ఈశ్వరయ్య, ఆర్.నరసింహులు, బాల వెంకటేశ్వర్లు నివాళి అర్పించారు.

☛ ఎస్‌డీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. పార్టీ నాయకులుషేక్ అబ్దుల్లా, హబీబ్‌ఖాన్, జీపీ రషీద్, అబ్దుల్ సలామ్ పాల్గొన్నారు.

☛ కర్నూలు నగరంలోని 23వ వార్డు కార్పొరేటర్ కటారి పల్లవి ఆధ్వర్యంలో శ్రీరామనగర్‌లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కటారి పల్లవి దంపతులు, మాజీ కార్పొరేటర్ ఎంపీ రమణ, ప్రసాదు,జాను తదితరులు పాల్గొన్నారు.

☛ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కర్నూలు నగర పార్టీ అధ్యక్షుడు గున్నా మార్క్, ఎస్సీ పార్లమెంట్ సెల్ అధ్యక్షులు జేమ్స్ పాల్గొన్నారు.

కర్నూలు(అగ్రికల్చర్): కలెక్టరేట్‌లోని డ్వామా పీడీ చాంబరులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమరనాథరెడ్డి, అదనపు పీడీ సలీమ్‌బాష, విజిలెన్స్ అధికారి శిద్దలింగమూర్తి తదితరులు నివాళులర్పించారు. కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ–వైకేపీలో జరిగిన వేడుకల్లో ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, అడిషినల్ పీడీ శ్రీధర్‌రావు, జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జరిగిన జయంతి కార్యక్రమంలో జేడీ డాక్టర్ రామచంద్రయ్య, ఏడీలు, కర్నూలు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద వివిధ సేవా కార్యాక్రమాలను చేపట్టారు. శ్రీమతి నారాయణమ్మ జి.పుల్లారెడ్డి మానసిక వికలాంగుల మహిళల ఆశ్రమానికి మంచాలు, పరుపులు, ఎయిర్ కూలర్లు, నిత్యావసర సరుకులు, దుస్తులు విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో కర్నూలు పరిపాలన డిప్యూటీ జనరల్ మేనేజర్ లేఖామీనన్, ఏజీఎం శ్రీనివాస్, హెచ్‌ఆర్ మేనేజర్‌లు సీవీఆర్ ప్రసాద్, సురేష్, ఆఫీసర్స్ అసోషియేషన్ ఇన్‌చార్జి జియాఉర్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(అర్బన్): జిల్లా పరిషత్ సీఈఓ జీ నాసరరెడ్డి తన చాంబర్‌లో అంబేడ్కర్ చిత్ర పటానికి డిప్యూటీ సీఈఓ ఈవీ సుబ్బారెడ్డితో కలిసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ పరిపాలనాధికారులు జితేంద్ర, సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌కే ఫౌండేషన్ అధినేత బొల్లెద్దుల రామకృష్ణ కొత్తపేట రైతుబజార్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో 52వ వార్డు నాయకులు తిమ్మప్ప, గద్ద రాజశేఖర్, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సీహెచ్ శిరోమణి అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మద్దయ్య, బిజినెస్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(రాజ్‌విహార్): కర్నూలు కొత్తబస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో ఆర్టీసీ ఆర్‌ఎం వెంకటరామం, డీసీఎంఈ రజియా సుల్తానా, పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, కర్నూలు డిపో–2 మేనేజర్ సర్దార్ హుసేన్ పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక విద్యుత్ భవన్ ఆవరణలో జరిగిన వేడుకల్లో విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఎస్ఈ ఎం.ఉమాపతి, ట్రాన్స్‌కో ఓఅండ్‌ఎం ఎస్ఈ కృష్ణకుమార్, ప్రాజెక్ట్స్ ఎస్ఈ రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.శివకుమార్ అంబేడ్కర్ చిత్రపటంవద్ద నివాళులర్పించారు. అనంతరం కీర్తన అనాథ శరణాలయంకు 150 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పు, 15 కేజీల వంటనూనె, ఇతర సామాగ్రిని అందజేశారు.

**అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి**

అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మద్దయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుక నిర్వహించి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగా అన్ని వర్గాల అభ్యున్నతికి మార్గదర్శిగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మహేశ్వరరెడ్డి, కార్పొరేటర్ శ్వేతారెడ్డి, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ జి. నరేంద్రనాథ్‌రెడ్డి అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట తులశమ్మ, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు(లీగల్): స్థానిక జిల్లా న్యాయవాద సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణం నాయుడు, ప్రధా న కార్యదర్శి ఎం.వి.చక్రపాణి, సీనియర్ న్యాయవాదులు ఓంకార్, ఖలీద్, బి.చంద్రుడు, పుల్లయ్య, కుమార్‌స్వామి, తిరుపతయ్య, ఆంజనేయులు, సి.జాస్మిన్, డానియేల్ బాబుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థలోని కౌన్సిల్ హాలులో నగర పాలక కమిషనర్ భార్గవ్‌తేజ నివాళులర్పించారు. అదేవిధంగా అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని బి. క్యాంపు క్రీడా మైదానంలో ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్, ఒలింపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శిరోమణి తదితరులు



అనాథ శరణాలయం పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న విద్యుత్‌శాఖ ఆపరేషన్స్ ఎస్ఈ ఉమాపతి

కర్నూలు సిటీ: డా.బీఆర్ అంబేడ్కర్ యూనివర్శిటీ రీజినల్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో సిల్వర్‌జూబ్లీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వి.వి.ఎస్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ డా.సునీల్ కన్నాలు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అదేవిధంగా రాయలసీమ యూనివర్శిటీ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వర్సిటీ వీసీ ఆచార్య ఆకెపోగు ఆనందరావు, రిజిస్ట్రార్ ఆచార్య సుందరనంద పుచ్చా, పరీక్షల విభాగం డీన్ ఆచార్య విశ్వనాథరెడ్డి, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.ఈ రాణి తదితరులు నివాళులర్పించారు.

☛ లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో నైస్ సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆ సంస్థ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.కేవీఆర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మామిదలపాడులో రాయలసీమ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ ఆచార్య భరత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు నివాళులర్పించారు.

☛ మదర్ థెరిస్సా ఫార్మసీ కాలేజీలో కాలేజీ అకడమిక్ డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపాల్ డా.రవి కుమార్, పాతబస్టాండ్ దగ్గర ఉన్న అంబేడ్కర్ సర్కిల్‌లో పీఆర్‌టీయూ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.కరుణానిధిమూర్తి, కర్నూలు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ట్రిపుల్ ఐటీలో జరిగిన వేడుకల్లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ సోషియాలజీ ఆచార్యులు డీవీఎల్ఎన్ సోమయాజులు, రిజిస్ట్రార్ గురుమూర్తి, ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ డా.కె.సత్యబాబు పాల్గొన్నారు.

☛ స్థానిక బిక్యాంపులోని ప్రభుత్వ వొకేషనల్ కాలేజీలో ఇంటర్మీడియేట్ ప్రాంతీయ కార్యాలయ అధికారి ఎస్.వి.ఎస్ గురవయ్య శెట్టి, ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్, మాదవీనగర్‌లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం, రెవెన్యూ కాలనీలోని రవీంద్ర టాలెంట్ స్కూళ్లలో జరిగిన వేడుకల్లో ఆ స్కూళ్ల కరస్పాండెంట్ పి.బి.వి సుబ్బయ్య పాల్గొన్నారు.



ఆర్‌యూలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, ఆచార్యులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీహెచ్‌పీ నాయకులు



అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ తదితరులు



కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో..



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిల్వర్‌జూబ్లీ కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులు



డ్వామా పీడీ కార్యాలయంలో...



మానసిక వికలాంగుల ఆశ్రమానికి మంచాలు, పరుపులు, ఇతర సామగ్రి అందజేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

## ముమ్మరంగా స్వచ్ఛత పనులు

- కలెక్టర్ సృజన ఆదేశాలతో కదిలిన అధికారులు
- 'సాక్షి' కథనానికి స్పందన

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా పరిపాలన కేంద్రమైన కలెక్టరేట్‌లో రెండు రోజులుగా పరిశుభ్రత పనులు జోరుగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్‌గా జి.సృజన బాధ్యతలు చేపట్టిన వెంటనే కలెక్టరేట్ సముదాయంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపించడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పరిశుభ్రతను పెంపొందించాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఆదేశాలు ఇచ్చారు. సాక్షి దిన పత్రికలో శుక్రవారం కలెక్టరేట్‌లోని పారిశుద్ధ్య లోపంపై కళ్లకు కట్టినట్లు ఫొటోలతో కథనం ప్రచురితం అయ్యింది. దీంతో స్పందించిన అధికారులు అంబేడ్కర్ జయంతి సందర్భంగా సెలవు రోజు అయినప్పటికీ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో పరిశుభ్రత పనులు పెద్ద ఎత్తున చేపట్టారు.



డ్వామా కార్యాలయంలో జరుగుతున్న స్వచ్ఛత పనులపై సూచనలు ఇస్తున్న పీడీ అమరనాథరెడ్డి

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



ప్రార్థనల్లో పాల్గొన్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని 4వ వార్డు గనీగల్లీ జిందాబాయి మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి మసీదు పెద్దలతో కలసి దువా చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జుబేర్, పార్టీ నాయకులు రియాజ్ బాబా, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగాకర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అశోక్‌నగర్‌లోని మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మతపెద్దలతో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సలీమ్, సొహైల్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విషు మహోత్సవ పూజలు



ప్రత్యేకంగా అలంకరించిన అయ్యప్ప స్వామి పడి



పూజల్లో పాల్గొన్న భక్తులు

కర్నూలు కల్చరల్: అయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు వైభవంగా జరిగాయి. శుక్రవారం భాస్కర్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, సాయంత్రం పూలంకి సేవ, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. శేషు యాదవ్ బ్రదర్స్‌చే నిర్వహించిన భజన అలరించింది. అల్పాహార ప్రసాద వితరణ చేశారు. నిర్వాహకులు రమేష్ గురుస్వామి, మధుసూదనరెడ్డి గురుస్వామి, ఆర్వేటి భాస్కర్, భూషణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో శ్రీ అయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. పడి పూజ, పూలంకి సేవలు విశేషంగా నిర్వహించారు. జయశేఖర్, సోమశేఖర్ గురుస్వామిల బృందంచే నిర్వహించిన అయ్యప్ప భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి సందేశమిచ్చారు. భక్తులకు అల్పాహార ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

కర్నూలు: అగ్నిమాపక వారోత్సవాలను కర్నూలు అగ్నిమాపక కేంద్రంలో కేంద్ర అధికారి చిన్నబజారి శుక్రవారం ప్రారంభించారు. కర్నూలు ప్రభుత్వ సిల్వర్‌జూబ్లీ కళాశాల ఇంగ్లిష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జయరవిప్రకాష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అగ్నిమాపక వారోత్సవాల ప్రాధాన్యత, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఆ శాఖ సిబ్బంది ప్రమాదాన్ని నివారించేందుకు పడే శ్రమను కొనియాడారు. దేశంలోని వివిధ రాష్ట్రా ల్లో అగ్నిమాపక విధులు నిర్వహిస్తూ మరణించిన సిబ్బందికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విప్రో ఫైర్ సేఫ్టీ అధినేత రామాంజనేయులుతో పాటు కర్నూ లు కేంద్ర అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. 'అగ్నిప్రమాద నివారణ పద్ధతులు–చర్యలు' వివరిస్తూ ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.



అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

### అన్నప్రసాద వితరణ పథకాన్ని కొనసాగిస్తాం

కర్నూలు కల్చరల్: నారాయణ అన్నప్రసాద వితరణ పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నా మని బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు సండేల్ చంద్రశేఖర్ అన్నా రు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మిత్రమండలి కోర్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్ర మండలి రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కంచుగంటల శ్యామ్ సుందర్‌రావు, కోశాధికారి రాజశేఖర్, చల్లా నాగరాజశర్మ, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

### 16 నుంచి ధరిత్రి వారోత్సవాలు

కర్నూలు కల్చరల్: భారత ప్రభుత్వ పృథ్వీ విజ్ఞాన మంత్రిత్వ శాఖ, నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు ప్రపంచ ధరిత్రి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం వీఆర్ కాలనీలోని నైస్ సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18న జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారికి ఈ నెల 21న సన్మానం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేసిన కార్యక్రమాల వివరాల బయోడేటాను 16 లోగా కార్యాలయంలో అందజేయాలన్నారు.